క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో తెలంగాణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డు స్పెషల్ బ్రాంచ్ జిల్లా ఫోరం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మురళీధరన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రోజన్, తులసి శ్రీకార్, సహాయ కార్యదర్శులుగా వి. గోపాల కృష్ణ, మహేష్, కోశాధికారిగా నఫీస్ తహెరా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జానీ పాషా, కార్యవర్గ సభ్యులుగా డి. సాయి కుమార్, జి. సుష్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రశాంత్, టీఎస్‌జీఓ అనుబంధం సంఘం జిల్లా అధ్యక్షుడు భగత్ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మండడి ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు జగన్మోహన్ ప్రసాద్, మహ్మద్ ఖదీర్, కోశాధికారి కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ మూడు నెలలుగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు రావడం లేదన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే ఇప్పించే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రామలింగంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజ్, దాసరి మధు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, సీఈఓ జయేందర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సోనా 25కిలోల బ్యాగు రూ.1075, ఎంటీయూ 1010 25 కేజీల బ్యాగు రూ. 960, కేఎన్ఎం 25 కిలోల బ్యాగు రూ. 960, 30 కిలోల జీలుగ బ్యాగు రూ. 1138 ఉందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పీఏసీఎస్‌ను సంప్రదించాలన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టి ఎరువులు, జీలుగ, జనుమ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఈఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. అవసరమైన రైతులు ఆధార్‌కార్డు, భూమి పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కొలనుపాకలోని జైన్ మందిర్ సందర్శనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో- కన్వీనర్ చెక్క వెంకటేష్, ఎండీ సలీం, మొరిగాడి శేఖర్, సముద్రాల సత్యం, బాంబే రవి, కుండే సంపత్, ఎం.సాంబిరెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

మదర్ డెయిరీ మూసి వేయడానికి కుట్ర

మోత్కూరు : నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (మదర్ డెయిరీ) సంస్థను మూసి వేయడానికి అధికార పార్టీకి చెందిన కొంత మంది నాయకులు కుట్ర చేస్తున్నారని మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పాడి రైతులని ఆదుకునేది పక్కన పెట్టి మదర్ డెయిరీ మూసి వేయాలని చూడడం అవివేకమన్నారు. విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పాత్ర ఉన్నదని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

ఖాతా పుస్తకాలను తనిఖీ చేయించుకోవాలి

మోత్కూరు : మోత్కూరు సబ్ పోస్టాఫీసు పరిధిలో గల ఖాతాదారులు తమ ఖాతా పుస్తకాలను ఈ నెల 19 నుంచి కార్యాలయంలో తనిఖీ చేయించుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ రచ్చ రమేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సబ్ పోస్టాఫీస్ పరిధిలో గల ఖాతాదారులు ఫిక్స్ డ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్, ఎంఐఎస్, కేవీపీ, ఎస్సీ అండ్ ఎస్ ఖాతా పుస్తకాలను తనిఖీ చేయించుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చుంచు నర్సయ్య , గట్టు భిక్షపతి, మజ్జిగ నర్సయ్య, కందడి నర్సిరెడ్డి, గట్టు అశోక్, జిల్లాల లచ్చిరెడ్డి, కాటెపల్లికి చెందిన కల్వల నరేష్ కుటుంబాలను శనివారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, సోలిపురం అరుణ, గడ్డం సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మాణం కలేనా?

- మహబూబ్‌పేట-బావనగూడెం గ్రామాల మధ్య మట్టిరోడ్డే దిక్కు
- బీటీరోడ్డుకు రూ.3.60కోట్లు మంజూరు
- 2023లో రోడ్డు పనులకు శంకుస్థాపన
- నేటికీ ప్రారంభం కాని పనులు



మహబూబ్‌పేట-బాపనగూడెం వెళ్లే మట్టిరోడ్డు



శిలాఫలకం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మహబూబ్‌పేట – బాపనగూడెం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోతోంది. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఆయా గ్రామాల మధ్య రాకపోకలకు మట్టి రోడ్డే దిక్కైంది. ఈ రెండు గ్రామాల మధ్య సుమారు 4 కిలోమీటర్లు ఉన్న మట్టి రోడ్డు సైతం గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలు సాగించలేక వాహనదారులు, పొలానికి వెళ్లి వ్యవసాయం చేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గత ప్రభుత్వం ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించేందుకు రూ.3.60 కోట్లు మంజూరు చేసింది. 2023 సంవత్సరంలో అక్టోబర్ లో రోడ్డు నిర్మాణ పనులకు అప్పటి ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో రోడ్డు పనులు నేటికీ ప్రారంభం కాలేదు.

మట్టి రోడ్డుతో ఇబ్బందులు

ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ద్విచక్ర వాహనదారులతో పాటు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటుందని పలువురు వాపోతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనబడక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో బీటీ రోడ్డు వేస్తే , మహబూబ్‌పేట గ్రామం నుంచి ఆలేరు ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమం అవుతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీరోడ్డు పనులను ప్రారంభించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మహబూబ్‌పేట నుంచి బాపనగూడెం గ్రామానికి మట్టి రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రెండేళ్లవుతున్నా ఇంకా రోడ్డు పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు.

– మచ్చ విఘ్నేశ్వర్, మహబూబ్‌పేట

బీటీ రోడ్డు నిర్మించాలి



మహబూబ్‌పేట నుంచి బాపనగూడెం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మించేందుకు గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారు. ప్రొసీడింగ్స్ వచ్చిన బీటీ రోడ్డును పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారు. బీటీ రోడ్డు నిర్మాణం జరిగితే రెండు గ్రామాల మధ్య కల నేరవేరవుతుంది. ఆయా గ్రామాల ప్రజలు ఆలేరు ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమం అవుతుంది. అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

– ఆరె స్వరూప, మాజీ సర్పంచ్

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సర్వీస్ రోడ్డు వెంట నిర్మించిన డ్రెయినేజీ పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని సర్వీస్‌రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పరిశ్రమల వద్ద నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వసూలు చేసిన డబ్బులను రానున్న స్థానిక ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. తాను తీసుకువచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. పోలీస్‌స్టేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, శ్రీనివాస్‌రెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, ఎం.దయాకర్ చారి, సుర్వి మల్లేష్, కిష్టయ్య, జీజీ రెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, మల్లేష్, కొత్త పర్వతాలు, పరమేష్, సుర్కంటి రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

21నుంచి శిక్షణ తరగతులు

భువనగిరిటౌన్ : మే 21 నుంచి 25 వరకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు మమత డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యుడు బుగ్గ ఉదయ్, నరేందర్, హిందు రాణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడు గోపాల్‌రెడ్డి కన్నుమూత



గోపాల్‌రెడ్డి (ఫైల్)

వనస్థలిపురం(హైదరాబాద్) : స్వాతంత్ర్య సమరయోధుడు మన్నె గోపాల్‌రెడ్డి(99) శనివారం మృతిచెందారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్‌కు చెందిన గోపాల్‌రెడ్డి.. వనస్థలిపురం ద్వారకామయి నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఉదయం సాహెబ్‌నగర్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిరంగా యాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి



మాట్లాడుతున్న మాయ దశరథ

భువనగిరి : ఈ నెల 20న భువనగిరిలో నిర్వహించనున్న తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ మాయ దశరథ అన్నారు. శనివారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పహల్గాంలో పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను అంతం చేసిన భారత సైనికులకు శుభాకాంక్షలు తెలిపేందుకు తిరంగాయాత్ర నిర్వహిస్తున్నటట్లు తెలిపారు. ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులు అంతం చేయడంలో పోరాటం చేసిన సైనికులకు మనోధైర్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ యాత్రలో పాల్గొనాలని కోరారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు ఆకవరం వైజయంతి, జనగాం కవిత నర్సింహ్మాచారి, నీలం రమేష్, సత్యవతి, కోళ్ల భిక్షపతి, నల్లమాస వెంకటేశ్వర్లు, రాళ్లబండికృష్ణచారి,వెంకటేష్, శ్రవణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్నాలో పాల్గొన్న దివ్యాంగులు

భువనగిరిటౌన్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం ఎన్‌పీఆర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్‌మోహన్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, బ్యాంకుల వద్ద ర్యాంపు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో 1000 గజాల స్థలంలో వికలాంగుల భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు వనం ఉపేందర్, ప్రకాశ్, బొల్లేపల్లి స్వామి, కొత్త లలిత, మెరుగు బాబు, పిట్ట శ్యామ్ సుందర్, శివయ్య పొండాలు శ్రీహరి, బానోత్ లింగ్య నాయక్ , రావోజి నాయక్, నరేష్, సావిత్రి బోయపల్లి యాదగిరి, వి మంజుల, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలు బయట పెడతాం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

చౌటుప్పల్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయట పెడతామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్‌లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అవినీతి, అక్రమాలు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలోనే జరిగాయని ఆరోపించారు. పరిశ్రమల వద్ద రాజగోపాల్‌రెడ్డి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, మొగుదాల రమేష్, కొయ్యడ సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, హన్మునాయక్, బాబాషరీఫ్, జంగయ్య, మల్లేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి ఆధ్వర్యంలో శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధిహామీ కూలీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని కోరుతూ బిల్ కలెక్టర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీనివాస్ గర్దాసు నరసింహ, కొండూరు సత్తయ్య, ఆలకుంట్ల నరసింహ,వేముల లక్ష్మయ్య, దబ్బటి లక్ష్మి, కీర్తి జ్యోతి, జయమ్మ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి

ఆలేరు : సామాజిక సేవ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆలేరు సీఐ కొండల్‌రావు అన్నారు. ఫ్రెండ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం ఆయన కలిసి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పూల నాగయ్య, "సూర్యకుమార్, చంద్రకుమార్, యాట సందీప్, పట్టపు మాధవ్, బోడ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

మోత్కూరు : బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరిస్తుందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నామినేటెడ్ పదవులను నియమించేటప్పుడు అగ్రకులాలకు మాత్రమే అవకాశం ఇస్తూ బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని విమర్శించారు. నామినేటెడ్, మంత్రి వర్గం పదవులలో బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేవారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మత్స్యగిరి, బట్టు రాములు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్: జిల్లా పరిధిలోని మైనార్టీ గురుకులాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. శనివారం మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఆర్.సి.ఓ గంగ్ర శ్రీకాంత్, సంక్షేమ అధికారులు నాగిరెడ్డి, శ్యాంసుందర్ మరియు మాజీద్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ శిబిరం

భువనగిరిటౌన్ : పట్టణంలోని స్థానిక జీనియస్ స్కూల్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా, ధ్యానం, సుదర్శన క్రియ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో శిక్షకులు రవి ఉప్పుల, అనిల్ చింత, చైతన్య కిషోర్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



రాజాపేట: రేణిగుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి



అడ్డగూడూరు : చౌల్లరామారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, ఆర్డీఓ

భువనగిరి: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని జెడ్పీ సీఈవో శోభారాణి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆ మె వెంట పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం వారు సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతులు, ,దిగుమతుల ఎలా ఉన్నాయని నిర్వాహకులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే ఎగుమతి చేయాల ఆదేశించారు. వారి వెంట తహసీల్దార్ శేష గిరి రావు, సివిల్ సప్లయ్ డీఎం హరికృష్ణ, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈఓ అక్షర పాల్గొన్నారు.

వలిగొండ : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని వెల్వర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓ సాయి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రేణిగుంట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిత, పీఏసీఎస్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య శనివారం తనఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో 41.50 కిలోలు తూకం వేస్తున్నట్లుగా, హమాలీ చార్జీ రూ. 49లు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు సంబందించి నివేదికను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు ఇవ్వనున్నట్లు తెలిపారు. పల్లెర్లలో పీఏసీఎస్ ఆత్మకూరు (ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వి.లావణ్య శనివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట ఆర్ఐ వై. మల్లిఖార్జున రావు తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

వలిగొండ : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సివిల్ సప్లయ్ అధికారిని రోజారాణి అన్నారు. మండలంలోని వెల్వర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించారు. లారీల కొరతతో కొనుగోళ్లు ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. కేంద్రాల్లోని ధాన్యాన్ని వీలైనంత తొందరగా కొనుగోలు చేసి మిల్లులకు ఎగుమతి చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట బాలమణి, సునీల్ రెడ్డి, నగేష్, సాయి తదితరులు ఉన్నారు.

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రైతు సంఘం, సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. గన్నీబ్యాగులను సరఫరా చేయాలని, లారీలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి మల్లారెడ్డి, బడుగు రమేష్, అంబటి సురేందర్‌రెడ్డి,దోమలపల్లి నర్సింహ, దాడి మల్లారెడ్డి, కూనూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, ఎం.భూపాల్, మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటి కూల్చివేత ఘటనలో ఉద్రిక్తత


- నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించిన అధికారులు
- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఇంటి యజమాని కుమారుడు



అధికారులు, పోలీసులతో వాగ్వాదం చేస్తున్న కుటుంబ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇంటిని కూల్చేందుకు శనివారం అధికారులు ప్రయత్నం చే యగా ఇంటి యజమాని కుమారుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలో పురాతన కోట బురుజు గోడ పక్కన బద్దం యాదయ్య పాత ఇల్లు ఉంది. ఇంటి పునర్నిర్మాణానికి గ్రామపంచాయతీ కార్యాలయంలో అనుమతి తీసుకున్నాడు. పంచాయతీ అధికారులు ఇచ్చిన కొలతలు కాకుండా మూడు ఫీట్ల మేరకు ముందుకు జరిగి.. జీ ప్లస్ టూ విధానంలో ఇల్లు నిర్మాణం చేపట్టడంతో పంచాయతీ అధికారులు పలుమార్లు యాదయ్యకు నోటీసులు ఇచ్చారు. అయినా ఎలాంటి స్పందన రాకపోవడంతో ఎంపీఓ నరసింహ, గ్రామ కార్యదర్శి శ్రీనులు పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చడానికి వచ్చారు. ఇంటి యజమాని యాదయ్య అడ్డుకోవడానికి ప్రయత్నం చేయగా అధికారులకు, యాదయ్య కుటుంబ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. యాదయ్య కుమారుడు మశ్చందర్ ఇంటి పైకి వెళ్లి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేశాడు. పోలీస్‌లు, పంచాయతీ సిబ్బంది మశ్చందర్‌కు నచ్చజెప్పి కిందికి తీసుకొచ్చారు. వివిధ పార్టీల నాయకులు సూచనల మేరకు అధికారులు పర్మిషన్ ఇచ్చిన ప్రకారం కంటే అదనంగా ఉన్న నిర్మాణం కూల్చివేయాలని సోమవారం వరకు యాదయ్యకు గడువు ఇచ్చారు. కాగా ఈ ఇంట్లోనే త్వరలో డీసీసీబీ బ్యాంక్ కార్యాలయం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తుండడం గమనార్హం.

విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 19న నిర్వహించనున్న పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమరవీరుల కుటుంబాల ఆత్మీయ సభను 19న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, మాటూ రు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వెంకటేష్, ముత్యాలు, లావుడియా రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన ఉప్పల రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. రామచంద్రయ్య మృతదేహాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోక భిక్షం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వల్లందాసు వెంకటయ్య, శేఖర్‌రెడి పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్‌బాండ్ అందజేత

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నల్ల రవి ఇటీవలమృతి చెందాడు. యువరాజ్ యూత్ అసోసియేషన్, మన మోత్కూరు వాట్సాప్ గ్రూపుల ఆధ్వర్యంలో మృతుడి పిల్లల పేరు మీద రూ.70 వేల ఎల్ఐసీ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను శనివారం మృతుడి రవి భార్య స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో రమేష్, జంగ సతీష్, కోమటి మత్స్యగిరి, జంగ నర్సయ్య, దబ్బెటి సోంబాబు, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తుంగ గోవర్ధన్ కుటుంబాన్ని తాపీ మేస్త్రీ కుంచాల నాగరాజు శనివారం పరామర్శించారు. అనంతరం రూ. 12వేల ఆర్థికసాయం అందజేశారు.

మోదీ, నితీష్‌కుమార్‌ల దిష్టిబొమ్మ దహనం

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీహార్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో శనివారం ప్రధాని నరేంద్రమోదీ, బీహార్ సీఎం నితీష్‌కుమార్‌ల దిష్టిబొమ్మలను పట్టణంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల శ్రీశైలం, మహేష్ యాదవ్, లకావత్ సురేష్ , బట్టు సందీప్, మంద గణేష్ యాదవ్, సాయి నివాస్, నవీన్, ఉత్త కార్తిక్, గణేష్ రెడ్డి ఉన్నారు.

24నుంచి వార్షికోత్సవాలు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలను ఈ నెల 24, 25 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆదిజాంభవ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సండ్ల లింగయ్య, నకిరేకంటి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24న అమ్మవారికి అభిషేకాలు, 25న అమ్మవారి కల్యాణ మహోత్సవం, బోనాల వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

ఆలేరురూరల్ : మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో శనివారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వికసించిన మే పుష్పం



భువనగిరిటౌన్ : ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం శనివారం భువనగిరి పట్టణంలోని దాత్రక్ పద్మాదయాకర్ ఇంటి ఆవరణలో వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పాన్ని చూసేందుకు పట్టణ ప్రజలు ఆసక్తి చూపారు.